

ఆక్వా హేచరీస్ రంగంలో జిల్లాకు జాతీయ అవార్డు

ప్రజాశక్తి - కాకినాడరూరల్

ఆక్వా హేచరీస్ రంగంలో జాతీయ అవార్డును సాధించిన సప్తగిరి హేచరీస్ ఎండి సత్తి సూర్యనారాయణ రెడ్డిని కాకినాడ రూరల్ ఎంఎల్ఎ కురసాల కన్నబాబు అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు దేశంలో ఉత్తమ జాతీయ అవార్డు కాకినాడ జిల్లాకు చెందిన సప్తగిరి హేచరీస్ ఎంపిక అయ్యిందన్నారు. కార్యక్రమంలో రూరల్ నియోజకవర్గ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ శ్రీ కురసాల సత్యనారాయణ, ఎంపిపి గోపిశెట్టి పద్మజ బాబ్జి, కాకినాడ రూరల్ జడ్‌పిటిసి పురుషర్తి రామకృష్ణ పాల్గొన్నారు.



సూర్యనారాయణరెడ్డిని సత్కరిస్తున్న కన్నబాబు

'కుడా' పరిధి పెంపు

- 1373.60 చ.కి.మీ విస్తరణ
- మరో 12 మండలాల్లో 180 గ్రామాలు, 2 పురపాలక సంఘాలు చేర్పు



వివరాలు వెల్లడిచేస్తున్న చైర్మన్ చంద్రకళాదీప్తి

ప్రజాశక్తి- కాకినాడ ప్రతినిధి

జిల్లాలో కాకినాడ నగర అభివృద్ధి సంస్థ(కుడా) పరిధిని పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇప్పుడున్న విస్తీర్ణానికి అదనంగా మరిన్ని మండలాలను, తీరప్రాంతాలను ఇందులో చేర్చారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 17న జీవో 181 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు కుడా కార్యాలయంలో చైర్మన్ రాగిరెడ్డి చంద్రకళా దీప్తి శుక్రవారం విలేకరుల సమావేశంలో వివరాలను తెలిపారు. ఈ ఉత్తర్వులను అనుసరించి కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధి ప్రస్తుతం ఉన్న 1236.42 చదరపు కిలోమీటర్లకు అదనంగా 1373.60 చదరపు కిలోమీటర్లు చేర్చబడి, మొత్తం విస్తీర్ణం 2610.02 చదరపు కిలోమీటర్లుగా ఏర్పాటు చేయడానికి నిర్ణయించామన్నారు. కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిదిలో ప్రస్తుతం ఉన్న 172 గ్రామాలు, 5 పురపాలక సంఘాలకు అదనంగా 12 మండలాల్లో గల 180 గ్రామాలు, 2 పురపాలక సంఘాలను చేర్చారు. ఈ విస్తరణ ద్వారా కాకినాడ జిల్లా పరిధిలోని 21 మండలాల్లో మొత్తం 352 గ్రామాలు, 7 పురపాలక సంఘాలు కాకినాడ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ పరిధిలోకి వచ్చాయన్నారు.ఈ విస్తరణ ద్వారా కాకినాడ జిల్లా మొత్తం ఒక ప్రణాళికాబద్ధంగా అభివద్ధి చేయడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. ఇందుకు కషి చేసిన జిల్లా మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కె. సుబ్బారావు పాల్గొన్నారు.

చిన బ్రహ్మాదేవంలో అతిసార

- 15 మందికి అస్వస్థత -అధికారులు అప్రమత్తం - వైద్య శిబిరం ఏర్పాటు - బాధితులకు ఎంఎల్‌ఎ, సిపిఎం నేతల పరామర్శ





వైద్య శిబిరంలో బాధితులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే చినరాజప్ప.. ఆస్పత్రి లో బాధితులను పరామర్శిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి- పెద్దాపురం

పెద్దాపురం మండలం చిన్న బ్రహ్మదేవంలో వాంతులు విరోచనాలతో వివిధ ఆసుపత్రులలో చేరి సుమారు 15 మంది చికిత్స పొందుతున్నారు. దీంతోవైద్య సిబ్బంది అప్రమత్తమై ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు నివేదించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం పీహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ సిహెచ్ ధనలక్ష్మి ఆధ్వర్యంలో గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది గ్రామంలోని అన్ని ఇళ్లకు వెళ్లి ప్రజల ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. ఆర్‌డిఒ సీతారామారావు, ఎండిఓ కరక హిమమహేశ్వరి ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది గ్రామంలోౖద్య శిబిరం ద్వారా అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు.

మెరుగైన వైద్య సేవలు అందించండి

-ఎంఎల్‌ఎ చినరాజప్ప

చిన్న బ్రహ్మదేవంలో అతిసార వ్యాధికి గురై పెద్దాపురం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్నిశుక్రవారం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప సందర్శించి బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన బాధితులకు ఉన్నత వైద్య సేవలు అందించేందుకు వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మంచినీటి కాలుష్యం వల్లనే ఇది సంభవించిందని అంటున్నందున మంచి నీటి శాంపిల్స్ పరిశీలన నిమిత్తం పంపించా లన్నారు. గ్రామంలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

బాధితులకు సిపిఎం కమిటీ పరామర్శ

పెద్దాపురం ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వాంతులు విరోచనాలతో బాధపడుతూ పెద్దాపురం ఏరియా ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్న బ్రహ్మదేవం బాధితులను శుక్రవారం పెద్దాపురం సిపిఎం మండల కమిటీ సభ్యులు పరామర్శించారు. ఈ సందర్భంగా సిపిఎం సభ్యులు మాట్లాడుతూ మంచి నీటి కాలుష్యం వల్లనే గ్రామంలో అతిసార ప్రబలిందని వైద్యాధికారులు చెబుతుండగా పంచాయతీ సిబ్బంది మాత్రం మంచినీరు పరిశుభ్రంగానే ఉందని చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు. క్రమం తప్పకుండా వాటర్ ట్యాంకులు క్లీన్ చేయటం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నీలపాల సూరిబాబు,కంచుమర్తి కాటమరాజు,సిరపరపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



తాళ్లరేవులో ధర్నా చేస్తున్న కౌలు రైతులు

కౌలు రైతుల ధర్నా

- ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్

ప్రజాశక్తి - తాళ్లరేవు

పండించిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని తాళ్లరేవులో కౌలు రైతులు ధర్నా చేశారు. స్వర్ణ ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని అమ్మిన 21 రోజుల్లో డబ్బులు చెల్లించాలని ధాన్యం తూకం ఖర్చులు రవాణా చార్జీలు క్వింటాల్‌కు రూ.100 లు పెంచాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో తాళ్ళరేవు బైపాస్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వళ్ల రాజుబాబు మాట్లాడుతూ మండలంలో 15 రోజుల నుంచి ధాన్యం నూర్పుళ్ళు జరిగి, ఆరబెట్టినప్పటికీ ధాన్యం కొనుగోలు చేయడం లేదని, ఎక్కడ ధాన్యం అక్కడే ఉన్నదని ప్రభుత్వం చెప్పిన దానికి క్షేత్రస్థాయిలో ఆచరణకు సంబంధం లేకుండా ఉన్నదని అన్నారు. రైతు భరోసా కేంద్రాలు, గ్రామ వాలంటీర్ల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తామని ప్రభుత్వం చెప్పినప్పటికీ ఆచరణలో జరగడం లేదన్నారు. ధాన్యం తూకం రవాణా ఖర్చులు నిమిత్తం ప్రభుత్వం ఇచ్చే రూ.25లు సరిపోవడం లేదని రూ.100 రూపాయల పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు మండలంలో ఉన్న ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మండల కార్యదర్శి సల్లా సంతోష్ కుమార్, రెడ్డి శ్రీనివాసు, గుబ్బల పండు, టేకుమూడి భీమశంకర్, రాయుడు సత్యనారాయణ, వెంటపల్లి బుల్లియ పాల్గొన్నారు.



తాళ్లరేవులో ధర్నా చేస్తున్న కౌలు రైతులు

కార్మిక చట్టాల మార్పు విరమించుకోవాలి

సిఐటియు మండల మహాసభ

ప్రజాశక్తి - ఏలేశ్వరం

కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కోడ్‌లుగా మార్చే విధానాన్ని విరమించుకోవాలని జిల్లా సిఐటియు అధ్యక్షుడు దువ్వా శేషుబాబ్జి డిమాండ్ చేశారు. ప్రత్తిపాడు మండల సిఐటియు మహాసభ భవన నిర్మాణ కార్మిక సంఘం భవన్లో శుక్రవారం ఘనంగా జరిగింది. మహాసభకు ముఖ్యఅతిథిగా జిల్లా సిఐటియు అధ్యక్షుడు దువ్వా శేషుబాబ్జి హాజరయ్యారు. తొలుత సిఐటియు పథకాన్ని బి.రాంబాబు ఆవిష్కరించగా టి.శివదుర్గ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. కార్యదర్శి నివేదికను సిఐటియు మండల నాయకులు రంగల ఈశ్వరరావు సభ ముందుంచారు. ఈ సందర్భంగా శేషుబాబ్జి మాట్లాడుతూ కనీస వేతనాలు చెల్లించాలి అని, ఉద్యోగ భద్రత కల్పించాలని తదితర కార్మిక సమస్యలు పరిష్కారానికి మార్చి నెలలో చేపట్టే చలో పార్లమెంట్ కార్యక్రమాన్ని కార్మికులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం 14 మందితో నూతన కమిటీని ఎన్నిక జరిగింది. నూతన అధ్యక్ష కార్యదర్శులుగా శ్రీరం సత్తిబాబు, రొంగల ఈశ్వరరావు ఉపాధ్యక్షులుగా బి.రాంబాబు, వరలక్ష్మి, రమణ సహాయ కార్యదర్శిగా నెట్ల శ్రీను, సురేష్, వెంకటలక్ష్మి, కార్యవర్గ సభ్యులుగా లక్ష్మీ, చిన్నారావు కే సతీష్ కుమార్, తులసి, నల్ల వెంకటేష్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షుడు గణేష్, కాంతం రమణమ్మ మంగాలక్ష్మి దాసు పాల్గొన్నారు.



జెండాను అవిష్కరిస్తున్న కె ఎస్ శ్రీనివాస్, నాయకులు

హక్కుల కోసం ఐక్యం కావాలి

వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కెఎస్ శ్రీనివాస్

ప్రజాశక్తి - పిఠాపురం

వ్యవసాయ కార్మికులు హక్కుల కోసం ఐక్యం కావాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కె ఎస్ శ్రీనివాస్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభ విరవాడ గ్రామంలో పిహెచ్‌సి కాలనీ కమ్యూనిటీ హాల్‌లో రుద్రవరపు భూలోకం అధ్యక్షతన జరిగింది. తొలుత సంఘం జెండాను నాయకులు ఆవిష్క రించారు. మహాసభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన కెఎస్ శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం గ్యాస్, పెట్రోలు,డీజిల్, కరెంట్ ఛార్జీలతో పాటు నిత్యావసర వస్తువుల ధరలు కూడా విపరీతంగా పెంచుతున్నారని దీని వలన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వ్యవసాయంలో యంత్రాలు రావడం వలన కూలీలకు పనులు తగ్గిపోయాయన్నారు. కూలీలకు ఆసరాగా ఉన్న ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వ్యవసాయ కార్మికులకు రోజు వేతనం 600 ఇవ్వాలని 200 రోజులు పనులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అర్హులైన పేదలకు 3 సెంట్ల ఇండ్ల స్థలం ఇచ్చి హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా గృహ నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలన్నారు. ఈ నెల 23, 34 తేదీల్లో కాకినాడ సుందరయ్య భవనంలో జరిగే జిల్లా మహాసభను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా ఆమయన వ్యవసాయ కార్మికులకు పిలుపునిచ్చారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. వ్యవసాయ కార్మికుల పోరాటాలకు ఐద్వా సంఘం మద్దతుగా ఉంటుందని ఆ సంఘం నాయకులు డి.నాగవెంకటలక్ష్మీ తెలిపారు.

నూతన మండల కమిటీ : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నూతన అధ్యక్ష ,కార్యదర్శులుగా రుద్రవరపు భూలోకం, కాలదారి రాఘవ, ఉపాధ్యక్షులు ఉబా బుల్లెబ్బాయి, సహాయ కార్యదర్శి మామిడి ఆశీర్వాదం, కమిటీ సభ్యులుగా టి నాగేశ్వరరావు, బత్తుల నాగరాజు, డెక్కల లాజర్,బండి నూకరాజు, రాగం సత్తిరాజు, మేడపాటి చంటిబాబు పదకొండు మందిని నూతన కమిటీగా ఎన్నుకున్నారు.

పరిశ్రమల్లో భద్రతా చర్యలకు సిఐటియు డిమాండ్

ప్రజాశక్తి - సామర్లకోట

పరిశ్రమల్లో భద్రతాచర్యలను పటిష్ఠంగా అమలు జరపాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాలం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి నరవ సురేష్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం హుస్సేన్ పురం గ్రామంలో ఉన్న వెంకట రామా అయిల్ పరిశ్రమలో సంభవించిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలని, నష్టపరిహారం చెల్లించాలని, వారు తిరిగి కోలుకునేంతవరకు వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటనను యాజమాన్యం బయట ప్రపంచానికి తెలియకుండా చేయడానికి చేసిన ప్రయత్నా లను ఖండించారు. మండలంలోను, పెద్దాపురం పారిశ్రామిక ప్రాంతాలలో ఉన్న పరిశ్రమలలో భద్రతా చర్యలు పాటించక పోవడం వల్లే తరుచూ ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. భద్రతా లోపాలు ఉన్నా ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రతీ నెలా భద్రతా పర్యవేక్షణా అధికారులు పరిశ్రమలను పర్యవేక్షించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదే విధంగా పరిశ్రమ లలో ఫ్యాక్టరీ యాక్ట్ అమలు చేయడం లేదని కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించడం లేదని, అడిగిన కార్మికులను వేధించి విధుల నుంచి తొలగిస్తున్నారని విమర్శించారు. కాబట్టి వెంటనే తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

పెండింగ్ బిల్లులు, వేతనాలు చెల్లించాలి

ప్రజాశక్తి - కాకినాడ

పెండింగ్ బిల్లులు, వేతనాలు తక్షణమే చెల్లించాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పేర్స్ యూనియన్ డిమాండ్ డిమాండ్ చేసింది. ఈ మేరకు యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ. చంద్రావతి పత్రిక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని అంగన్వాడీ వర్కర్ అండ్ హెల్పర్స్ మినీలు వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. కొన్ని ప్రాజెక్టులలో కొంతమంది వర్కర్లకు కొంతమంది హెల్పర్లకి వేతనాలు పడ్డాయని మిగతా వారి వేతనాలు రాక చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అంగన్వాడీ సెంటర్లో వైయస్సార్ సంపూర్ణ పోషణ నిమిత్తం భోజనం వండటానికి ప్రతిరోజు కూరగాయలు, పోపులు, మెనూ ప్రకారం వండటానికి కావలసిన సరుకులు తీసుకురావడానికి ఇటు వేతనం రాక, అటు బిల్లులు రాక పెట్టుబడులు పెట్టలేక ఐదు నెలలుగా కూరగాయల బిల్లు రాక అంగన్వాడీ కార్యకర్తలు సతమతం అవుతున్నార న్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అంగన్‌వాడీలు పెట్టుబడి పెట్టి వండుతుంటే బిల్లులు వెండర్లకు వేస్తామంటూ అధికారులు చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కావున తక్షణమే సమస్యలు పరిష్కరించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ చంద్రావతి పత్రికా ప్రకటనలో డిమాండ్ చేశారు.

సారా రహిత జిల్లాగా మార్చేందుకే 'పరివర్తన'

ప్రజాశక్తి - కాకినాడ



రుణాల చెక్కు అందజేస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా, ఎస్‌పి రవీంద్రనాథ్

కాకినాడ జిల్లాను సారా రహిత జిల్లాగా మార్చేందుకు పరివర్తన కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. శుక్రవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాల్‌లో జిల్లాలో సారా తయారీ, విక్రయాలతో జీవిస్తున్న వ్యక్తులకు ప్రత్యామ్నాయ జీవనోపాధి కల్పించేందుకు బ్యాంకు రుణాల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, ఎస్‌పీ ఎం.రవీంద్రనాథ్‌బాబు, అడిషనల్ ఎస్‌పీ పి.శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రారంభించి 60 మందికి రూ.41.20 లక్షలు రుణాల మెగా చెక్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృతిక శుక్లా మాట్లాడుతూ జిల్లా ఎస్‌పి చొరవతో పోలీస్, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో బృందాలు నిరంతర స్పెషల్ డ్రైవ్‌లతో సారా తయారీ, అమ్మకాలు చేసేవారికి పరి వర్తన కార్యక్రమంలో అవగాహన కల్పించి ప్రత్యామ్నాయ జీవనోపాధి మార్గాలు చూపిస్తున్నట్టు తెలిపారు. ఈ ఏడాది జూన్ నాటికి జిల్లాలోని ఏడు సెబ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో 184 గ్రామాల్లో సారా వ్యాపారం జరుగుతు న్నట్లు గుర్తించగా ప్రత్యేక చర్యల వల్ల ఈ సంఖ్య ఏడుకు తగ్గిందని వీటిని కూడా సారారహిత గ్రామాలుగా మార్చను న్నట్టు వివరించారు. తమ గ్రామాల నుంచి సారాను దూరం చేయాలని, కుటుంబాలను కాపాడా లంటూ అనేకమంది మహిళలు చేసిన విజ్ఞప్తుల మేరకు పరివర్తన కార్యక్రమం ద్వారా సారా తయారీ, విక్రయాలు జరిపే వారికి రుణ సహాయం అందించి కిరాణా, కూరగాయలు, హొటల్, బట్టలు, రవాణా తదితర వ్యాపారాలు చేసుకు నేందుకు రుణాలు అందజేస్తున్నట్లు తెలిపారు. మొత్తం 173 మంది లబ్ధిదారులను గుర్తించగా నేడు 60 మందికి డీఆర్‌డీఏ ద్వారా రుణాలు అందజేశామని మిగిలిన వారికి నెల రోజుల్లో రుణాలు అందించనున్నట్లు తెలిపారు. వడ్డీ రాయితీ కూడా అందించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. జిల్లా ఎస్‌పీ ఎం.రవీంద్రనాథ్‌బాబు మాట్లాడుతూ రుణాలను సద్వినియోగం చేసుకొని సమాజంలో గౌరవప్రదంగా జీవించాలని తమ కుటుంబాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. నిఘాను పెంచి, సారా తయారీ, అమ్మకాల కార్యకలాపాలను నిలువరించినట్లు వెల్లడించారు. సారా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు సారా తయారీ, అమ్మకందారులకు పరివర్తన ద్వారా ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఇప్పుడు జిల్లా కలెక్టర్ చొరవతో శుక్రవారం 60 మందికి జీవనోపాధి రుణాలు అందజేసినట్లు వెల్లడించారు. వివిధ శాఖల సమన్వయంతో జిల్లాను సారా రహిత జిల్లాగా మార్చేందుకు కృషిచేస్తున్నట్లు ఎస్‌పీ ఎం.రవీంద్రనాద బాబు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీరమణి, ఎల్‌డీఎం సీహెచ్ఎస్‌వీ ప్రసాద్, పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి డా. ఎస్.సూర్యప్రకాశ్‌రావు, సెబ్ అధికారులు, సిబ్బంది, పరివర్తన లబ్ధిదారులు తదితరులు హాజరయ్యారు.

ఈవీఎం, వీవీప్యాట్ గోదాము భద్రతకు పటిష్ట చర్యలు

ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల (ఈవీఎం) భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కాకినాడ జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా ఎన్నికలు, రెవెన్యూ తదితర శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ వద్ద ఉన్న ఈవీఎం, వీవీప్యాట్ గోదామును కలెక్టర్ కృతికా శుక్లా రెవెన్యూ, ఎన్నికల శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవీఎం, వీవీ ప్యాట్ గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి, సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో కాకినాడ ఆర్‌డిఒ బీవి.రమణ, పట్టణ తహశీల్దార్ వైహెచ్ఎస్ సతీష్, కాకినాడ పట్టణ, కలెక్టరేట్ ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్లు సీహెచ్ లక్ష్మి ప్రసన్న, ఎం.జగన్నాథం పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో సదుపాయాలకు కలెక్టర్ ఆదేశం

జగనన్న కాలనీల్లో నిర్మాణ పనులు పూర్తయిన గహాలకు వెంటనే తాగునీరు, ఎలక్ట్రిసిటీ సదుపాయాలు కల్పించాలని, నిర్మాణ పనులకు వాతావరణం అనుకూలంగా ఉన్న నేపథ్యంలో పేదల గహ నిర్మాణాలు, ప్రభుత్వ శాశ్వత భవన నిర్మాణ పనులు వేగవంతం చేసే విధంగా అధికారులు కషిచేయాలని జిల్లా కలెక్టరు కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయం నుంచి గృహ నిర్మాణాలు, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు, చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాల నిర్మాణ పనులు, లేఔట్ పనుల పురోగతిపై కాకినాడ, పెద్దాపురం డివిజన్ల క్షేత్రస్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సమావేశంలో సీపీవో పి.త్రినాథ్, హౌసింగ్ పీడీ బి.సుధాకర్ పట్నాయక్, డ్వామా పీడీ ఎ.వెంకట లక్ష్మి, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎస్‌వీఎస్ సుబ్బలక్ష్మి, డీపీవో ఆర్.విక్టర్, ఐసీడీఎస్ పీడీ కె.ప్రవీణ, జేడీ సోషల్ వెల్ఫేర్ జె.రంగలక్ష్మీదేవి, కాకినాడ, పెద్దాపురం డీఎల్‌డీవోలు ఇతర అధికారులు పాల్గొన్నారు.



హెచ్‌ఎం సస్పెన్షన్ ఎత్తివేయాలని బైఠాయించిన విద్యార్థులు

మా హెచ్‌ఎం మాకు కావాలని విద్యార్థుల బైఠాయింపు

ప్రజాశక్తి - ఏలేశ్వరం

విద్యార్థులతో ఇటుకలు మోయించారని ఆరోపణలతో సస్పెన్షన్‌కు గురైన సిరిపురం పాఠశాల హెచ్‌ఎం నాగేశ్వరరావు వెంటనే విధుల్లోకి తీసుకోవాలని విద్యార్థులు తరగతులు బహిష్కరించి రోడ్డుపై బైఠాయించారు. ఎంఇఒ బి.అబ్బాయి విద్యార్థులు వద్దకు వెళ్లి అనేక పర్యాయాలు చర్చలు జరిపిన తమకు న్యాయం చేయాలంటూ విద్యార్థులు నిరసన కొనసాగించారు. అనంతరం గ్రామ సర్పంచ్ పీతల నూకరాజు, సిఐటియు నాయకుడు రొంగల ఈశ్వరరావు, విద్యార్థుల వద్దకు వచ్చి సంఘీభావం తెలిపి, ఎంఇఒతో చర్చించారు. ఎంఇఒ బి అబ్బాయి మాట్లాడుతూ తహశీల్దార్ ఎ.విశ్వనాథ శాస్త్రి, తాను సమగ్ర విచారణ జరిపి నివేదికను ఉన్నతాధికారులకు పంపానని తెలిపారు. విచారణ నివేదిక ఆధారంగా రెండు రోజుల్లో సమస్య పరిష్కారమవుతుందని హామీ ఇవ్వడంతో విద్యార్థులు నిరసన విరమించారు.

విచారణ లేకుండా సస్పెన్షన్ ఏమిటి


మండలంలోని సిరిపురం హైస్కూల్ హెచ్‌ఎంను పూర్తిస్థాయిలో విచారణ జరపకుండా ఎలా సస్పెండ్ చేస్తారని మండల యుటిఎఫ్ శాఖ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ప్రశ్నించింది. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జట్ల సోమరాజు మాట్లాడుతూ పాఠశాలకు చెందిన ఆయా నిలవ ఉంచిన ఇసుక గుట్ట కిందికి జారిపోకుండా అడ్డుపెట్టే నిమిత్తం కేవలం 9 ఇటుకలను పిల్లలతో తెప్పించిం దన్నారు. ఇందులో హెడ్మాస్టర్ ప్రమేయం ఏముందని వారు ప్రశ్నించారు. సోషల్ మీడియాలో కేవలం విద్యార్థులు ఇటుకలు మోస్తున్న దశ్యాన్ని చిత్రీకరించి వైరల్ చేశారు తప్ప, ఆయా ఇసుకకు ఇటుకలను అడ్డుపెడుతున్న దశ్యాలను చూప లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు విచారణ ఆధారంగా హెచ్‌ఎం సస్పెన్సని వెంటనే ఎత్తివేయాలని యుటిఎఫ్ మండల అధ్యక్షుడు ఎస్ గణపతి రావు, పి. గంగాధర రావుదొర ఆ ప్రకటనలో డిమాండ్ చేశారు.

ఆదిత్యలో పుస్తకప్రదర్శన

ప్రజాశక్తి- కాకినాడ

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఆదిత్య డిగ్రీ కళాశాల గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు పుస్తక ప్రదర్శనను శుక్రవారం ఆదిత్య కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్ నాయుడు ప్రారంభించారు. ఆదిత్య డిగ్రీ కళాశాల గ్రంథాలయంలో గల డిజిటల్ లైబ్రరీ ఉపయోగాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు పుస్తక ప్రదర్శనను తిలకించి పుస్తకాల సమాచారాన్ని తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఇంచార్జ్ మూర్తి, చీఫ్ లైబ్రేరియన్ ఎస్ వి ఆర్ ప్రభాకర్, ఎస్ వి మంజులారాణి, జి నేరెళ్ల రెడ్డి, పి.పోలారావు, బాలాజీ, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



దాండేమొంది.. అనభవం లేకున్నా.. మంత్రులు సింం పదవులిప్వడం లేదూ..!!

ఉత్సాహంగా చెకుముకి టాలెంట్ టెస్ట్

ప్రజాశక్తి - కాకినాడ

జనవిజ్ఞాన వేదిక కాకినాడ నగర శాఖ ఆధ్వర్యంలో చెకుముకి టాలెంట్ టెస్ట్ ఘనం గా జరిగింది. మండల స్థాయిలో జరిగిన ఈ పరీక్ష స్థానిక పి.ఆర్.ప్రభుత్వ డిగ్రీకళాశాల లో నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల జూవాలజీ అధ్యాపకులు డాక్టర్ ఎన్. శ్రీనివాస్, ప్రముఖ పర్యావరణ వేత్త కోకా మతునాయరావు పాల్గొని ప్రసంగించారు. 39 పాఠశాలలకు చెందిన 167 మంది విద్యార్థులు పరీక్షరాసారని జెవివి కార్యదర్శి బివివి సత్యనారాయణ తెలిపారు. యూ.ఎస్ ఎన్ రెడ్డి,కె.ఈశ్వర రావు, ప్రసన్న పాల్గొన్నారు. **కరప** కరప మండలంలో శుక్రవారం జన విజ్ఞాన వేదిక మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా మండలం నుండి వివిధ పాఠశాల 6 ,7 తరగతిలో జూనియర్ స్ గా 8 9 10 తరగతి సీనియర్స్ గా ప్రభుత్వం ప్రైవేటు పాఠశాల జూనియర్స్ 15 టీములు, సీనియర్స్ 10 టీములు పాల్గొన్నాయి. అనంతరం విజేతలకు కరప హై స్కూల్ హెచ్‌ఎం యు.లీలామనోహర్ బహుమతులను అందజేశారు. ఈ పోటీల్లోని ప్రథమ స్థానంలో నిలిచిన వారు జిల్లా స్థాయికి డిసెంబర్ 10న నిర్వహించే పోటీల్లో పాల్గొంటారని జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి వి శ్రీరామరావు తెలియజేశారు కార్యక్రమంలో యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి టి శ్రీరామ్, సుదర్శన్ బాబు, డి సత్యనారాయణ, బిఎల్ ప్రసాద్, డి.వరలక్ష్మి, ఎన్.రోజా, జీవి రాజు పాల్గొన్నారు. **కాజులూరు** జిల్లా పరిషత్ పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో .శుక్రవారం మండల స్థాయి చెకుముఖి పోటీలు నిర్వహించి విజేతలకు బహుమ తులు అందజేశారు. ఈ పోటీలలో సీనియర్ విభాగంలో జగన్నాథగిరి ఉన్నత పాఠశాల విద్యార్థులు కె.సంతోష్ కుమార్ జి. కష్ణ సూర్య యస్.అనూషా జూనియర్ విభాగంలో దుగ్గుదుర్రు ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు ఏ.నరేంద్ర టీ.శ్రావ్య జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు ఎంపికయ్యారనిహెచ్‌ఎం పంపన కష్ణమూర్తి తెలిపారు. **పిఠాపురం** పట్టణంలో స్థానిక సూర్యరాయ విద్యానంద గ్రంథాలయంలో శుక్రవారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఇరవై ఆరు పాఠశాలల నుండీ 49 టీమ్ లు గా నూట ఇరవై మూడు మంది విద్యార్థులకు ఆంగ్ల, తెలుగు మాధ్యమాలలో, పోటీ పరీక్షలు నిర్వహించారు. పలు పాఠశాలల విద్యార్థులు జిల్లా చెకుముకి పరీక్షకు ఎంపికయ్యారు. కార్యక్రమంలో చెకుముకి కన్వీనర్ నేమిశెట్టి గంగాబాబు, జెవివి నాయకులు వి.సత్యనారాయణ రెడ్డి,సుబ్రమణ్యం, మురళీ కృష్ణారావు, పాల్గొన్నారు. **సామర్లకోట** ప్రతిభ స్కూల్ లోని జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయిలోని 40 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో స్థాయిలలో చెకుముకి పోటీలను నిర్వహించి విజేతలకు బమహుతులు అందజేశారు. ఎంఇఒ వై శివరామకష్ణయ్య, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు కెఎంఎం ప్రసాద్, మండల అధ్యక్షుడు ఎన్‌వి రమణ సామర్లకోట జనరల్ సెక్రెటరీ కే శ్రీనివాస్ ప్రతిభ స్కూల్ డైరెక్టర్ సుధారాణి ప్రకాష్ , ప్రిన్సిపాల్ టి సునీత, హెచ్‌ఎం తోటకూర సాయి రామకృష్ణ, వైఎంహెచ్ఎస్ హెచ్‌ఎం టి శ్యాంసుందర్ పాల్గొన్నారు.

ప్రజలు బటన్ నొక్కే సమయం దగ్గర పడింది

మాజీ మంత్రి దేవినేని ఉమ

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

అధికార పార్టీకి ప్రజలు బటన్ నొక్కి బుద్ధి చెప్పే సమయం దగ్గర పడిందని, ప్రశాంత గోదావరి జిల్లా పులివెందుల సంస్కృతికి తీసుకువచ్చిన ఘనత వైసిపి పార్టీకే చెందుతుందని తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి దేవినేని ఉమ విమర్శించారు. హత్యాయత్నానికి గురై కాకినాడలో ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న తుని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పోల్నాటి శేషగిరిరావును తెలుగుదేశం నాయకులతో కలిసి ఆయన శుక్రవారం పరామర్శించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ హత్య జరిగి రెండు రోజుల కావస్తున్నా తుని నియోజకవర్గంలో ఏ ఒక్కరి పైన చర్యలు తీసుకోకపోవడం ఏంటని ఎస్పీని ప్రశ్నించారు. ఎప్పటినుంచో యనమల మంత్రిగా ఉన్నారని, కానీ ఎప్పుడు ఇటువంటి సంఘటన జరగలేదన్న విషయాన్ని గుర్తుంచు కోవాలన్నారు. కాకినాడ, అమలాపురం జిల్లా టిడిపి కోఆర్డినేటర్ బండారు సత్యనారాయణమూర్తి శుక్రవారంమాజీమంత్రి యనమల రామకృష్ణ, కాకినాడ మాజీ ఎమ్మెల్యే మనబడి కొండబాబు, ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు, యనమల కృష్ణుడుతో కలిసి శేషగిరిరావు పరామ ర్శించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మంత్రి దాడిశెట్టి రాజాను మంత్రి పదవి నుండి తొలగించి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ నిబంధనలతో ధాన్యం విక్రయించలేం..

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యం ఆర్.బి.కెలకు విక్రయించలేమని, ప్రస్తుత కాలంలో కూలీలా రేట్లు అధికంగా పెరగడంతో ధాన్యన్ని ఆరబెట్టి రైతు భరోసా కేంద్రాలకు విక్రయించాలంటే అధిక సొమ్ము హెచ్చించాల్సిన పరిస్థితులు ఉన్నాయని, రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ అధ్యక్షతన ఆర్.బి.కె కు ధాన్యం విక్రయించేందుకు రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. డి ఎల్ డి ఓ పి. నారాయణ మూర్తి హాజరై రైతులకు పలు సూచనలను తెలియజేశారు. ఈ సందర్భంగా రైతులకు, అధికారులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. తేమ 17 శాతం వచ్చేంత వరకు ధాన్యాన్ని అరబెట్టడానికి సుమారు 10 నుండి 15 రోజులు పడుతున్నందున కూలీల రేట్లు అదనంగా చెల్లించాల్సిన పరిస్థితి ఉందని, వారు అధికారులకు తెలి పారు. అంతేకాకుండా కూలీల కొరత అధికంగా ఉండడంతో అధిక సొమ్మును వెచ్చించి కూలీలు తీసుకురావడం కష్టతరమైన పనిని రైతుల ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత కాలంలో యంత్రాల సహాయంతో వరి కోతలు జరుగుతుండటం వల్ల ధాన్యంలో తేమ శాతం 24 వరకు ఉంటుందని రైతులు వాపోయారు. ప్రభుత్వం నిర్దేశించే తేమ 17 శాతానికి వచ్చేలా ఆరబెట్టడానికి క్వింటా ధాన్యానికి సుమారు 250. నుండి 300 రూ. ఖర్చుతో కూడుకున్న పనని దీనిపై ప్రభుత్వ అధికారులు ఈ సమస్యలను అర్థం చేసుకుని కోత కోసిన ధాన్యన్ని నేరుగా మిల్లర్లకు అమ్ముకునే విధంగా, ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా సీఎంఆర్ ద్వారా చేయించుకునే వెసులు బాటు కల్పించాలని అధికారులను కోరుతూ వినతి పత్రాన్ని డిఎల్‌డిఒ రైతులు అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ జ్యోతుల బాబులు ,అగ్రికల్చర్ ఏఈ జోగురాజు, మండల రైతులు, రావు చిన్నారావు, రావు అశోక్, రైతులు పాల్గొన్నారు.

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి- పెద్దాపురం

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే లక్ష్యంతో వివిధ కళాశాలలో ఏర్పాటు చేస్తున్న ఉద్యోగమేళాను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు అన్నారు.శుక్రవారం స్థానిక మహారాణి కళాశాలలో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉద్యోగమేళాను ఆయన ప్రారంభించారు. ఈ మేళాలో 254మంది హాజరు కాగా 107 మందిని 10 కంపెనీలకు సంబంధించిన ప్రతినిధులు ఎంపిక చేశారు. కార్య క్రమంలో మున్సిపల్ చైర్మన్ బొడ్డు తులసి మంగతాయారు, మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్, జిల్లా నైపుణ్యాభివద్ధి సంస్థ అధికారి డి.హరి, ఎంసుమలత, శాంతి, కళాశాల యాజమాన్యం పాల్గొన్నారు.

పిహెచ్‌సికి ఆక్సిజన్ సిలెండర్ కిట్లు అందజేత

ప్రజాశక్తి - జగ్గంపేట


ఆక్సిజన్ కిట్లు అందజేస్తున్న గోపీచంద్

కాట్రాలపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రోగులకు సేవ నిమిత్తం శుక్రవారం లక్ష రూపాయలు విలువచేసే చేసే ఆక్సిజన్ సిలిండర్ల కిట్లను నెక్కంటి ఫిషరీస్ కంపెనీ మేనేజర్ గోపీచంద్ అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోగుల బంధువులకు సౌకర్యార్థం త్వరలో సుమారు 20 లక్షలతో విశ్రాంతిభవనాన్ని నిర్మించనున్నట్టు ఆయన ప్రకటించారు. కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ ముసిరెడ్డి నాగేశ్వరరావు, ఆసుపత్రి వైద్యులు ఎం. రాజశేఖర్, జి.విజయ విష్ణు, నాయకులు పిట్ట సుగుణరావు, కృష్ణవేణి రాంబాబు, ఎం సత్తిబాబు తోట రాంబాబు, ఎస్. సీతారామయ్య, కంటే రామారావు, చంద్రమౌళి, పాపయ్య శాస్త్రి, నెక్కంటి సాయి, రమేష్, ధమన సింగ్, మధు పాల్గొన్నారు.

ఆవంత్స సోమసుందర్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి - పిఠాపురం

వజ్రాయుధ కవి డాక్టర్ ఆవంత్స సోమసుందర్ 98వ జయంతిని సహదయ మిత్రమండలి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్ ఆర్ బి హెచ్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ కేశవరావు అధ్యక్షతన నిర్వహించిన సభలో సోమసుందర్ చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు నివాళులర్పించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ కవి మణిబాబు మాట్లాడుతూ సోమ సుందర్ తన జీవితకాలమంతా 120కి పైగా పుస్తకాలను రచించారన్నారు. కవి ఎం మన్మధరావు మాట్లాడుతూ ఆయన పేరు మీద ట్రస్ట్ ఏర్పాటుచేసి ఎంతోమంది కవులను ప్రోత్సహిస్తు న్నామన్నారు. కార్యక్రమంలో సహదయ మిత్రమండలి అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసు, సతీష్, ఎన్ సూర్యనారాయణ, కె అప్పారావు, జి.శ్రీకష్ణదేవ రాయులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డివి కాశీ విశ్వనాథం, బుల్లి ప్రసాద్, పిడి తాతబ్బాయి పలువురు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వినియోగదారుల చట్టంపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి- పెద్దాపురం

స్థానిక శ్రీ ప్రకాష్ సినర్జీ స్కూల్లో పెద్దాపురం వినియోగదారుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు వినియోగదారుల చట్టంపై సంఘ అధ్యక్షులు బండ్లమూడి సూర్యనారాయణ మూర్తి,కే సుధాకర్,ఎం భాస్కరరావు,కేబీవి లక్ష్మి,పాఠశాల డీన్ రాయ్ అవగాహన కల్పించారు.

ముగిసిన ఎపిఆర్‌సి టెస్ట్ ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి - కాకినాడ

జెఎన్‌టియుకె ప్రాంగణంలో ఎపి ఆర్‌సెట్2022లో అర్హత సాధించిన అభ్యర్థులకు రెండు రోజుల పాటు డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ విభాగం ఆధ్వర్యంలో జెఎన్‌టి యుకెలో నిర్వహిస్తున్న ఇంటర్వ్యూలు శుక్రవారంతో ముగిశాయి. శుక్రవారం నిర్వహించిన ఇంటర్వ్యూలకు 63 మందికిగా 57 మంది హాజరు కాగా వారికి ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు డైరెక్టర్ అడ్మిషన్స్ ఎ.కష్ణమోహన్ తెలిపారు. కార్యక్రమంలో విసి జివిఆర్.ప్రసాదరాజు, రెక్టార్ కె.వి.రమణ, రిజిస్ట్రార్ ఎల్. సుమలత, ఆడిట్ (డిఎఎ) సిహెచ్. సాయిబాబు, ఆర్అండ్‌డి డైరెక్టర్ వి.రవీంద్ర, డైరెక్టర్లు, యుసిఇఎన్ ప్రిన్సిపాల్, యుసిఇకె వైస్ ప్రిన్సిపాల్, బోర్డ్ ఆఫ్ స్టడీస్ (బిఓఎస్) ఛైర్మన్లు, విభాగాధిపతులు, సీనియర్ ప్రొఫెసర్లు, ఇంటర్నల్, ఎక్స్‌టర్నల్ మెంబర్లు పాల్గొన్నారు.

ఘనంగా సహకార వారోత్సవాలు

ప్రజాశక్తి- పెద్దాపురం

పెద్దాపురం మండలం రాయభూపాలపట్నంలో శుక్రవారం సహకార వారోత్సవాలు నిర్వహించారు.ఈ వారోత్సవాల సందర్భంగా సప్తవర్ణ సహకార పతాకాన్ని సంఘ చైర్మన్ నల్లల నాగేంద్రబాబు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సహకార సంఘ సభ్యులు, రైతులు, సిబ్బంది, సూపర్వైజర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘాలతో రైతు పురోభివృద్ధి

ప్రజాశక్తి - కాజులూరు

సహకార సంఘాలతో రైతులు పురోభివృద్ధి సాధిస్తారని తణుకువాడ సహకార సంఘం అధ్యక్షులు పితాని సుబ్రహ్మణ్యం అన్నారు. సహకార సంఘ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం తణుకువాడ సంఘ భవనం వద్ద సహకార సంఘం జెండాను అధ్యక్షులు సుబ్రహ్మణ్యం ఆవిష్కరించారు. కార్యక్రమం లో సి.ఈ.వో.శ్రీనివాసరావు లేబర్ సొసైటీ అధ్యక్షులు వెంకట రెడ్డి మూలారెడ్డి వాడపల్లి పలువురు రైతులు పాల్గొన్నారు



ఫోర్క్ క్రాస్ టుకేట్ 22 ముగ్గు వద్ద పైడా విద్యార్థులు.

పైడాలో ఫోర్క్ క్రాస్ 2 కె 22

ప్రజాశక్తి - తాళ్లరేవు

పైడా విద్యా సంస్థల్లో డైరీ అండ్ ఫుడ్ టెక్నాలజీ విద్యార్థుల ఆధ్వర్యంలో ఫోర్క్ క్రాస్ 2 కె 22 కార్యక్రమం శుక్రవారం ప్రారంభమైంది. సందర్భంగా టెక్నికల్, నాన్ టెక్నికల్ రంగంలో ప్రాజెక్టుల ప్రదర్శన నిర్వహించారు. రుచికరమైన ఆహారం కాదు, ఆరోగ్యకరమైన ఆహారం, పోషకాహారం ప్రాదాన్యత ను తెలియజేసే ఉద్దేశంతో ఈ ఫోర్క్ క్రాస్ 2కే.22 నిర్వహిస్తున్నట్లు హెచ్. ఓ. డి. దాక్షిణ్య భావన తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన సాంస్కతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో పైడా విద్యాసంస్థల చైర్మన్, పైడా సత్యప్రసాద్, సెక్రటరీ పైడా శ్రీరామ్, జాయింట్ సెక్రెటరీ నిత్యా, కళాశాల డీన్ వీరభద్రరావు, డిప్యూటీ డైరెక్టర్ రవీంద్రరెడ్డి, ప్రిన్సిపాల్ సూర్యప్రకాష్, సురేష్, ఉపాధ్యాయులు రమేష్, కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాల నుంచి వివిధ కళాశాలలకు చెందిన సుమారు వెయ్యి మంది విద్యార్థులు పాల్గొన్నారు.

కొంతంగిలో ఆర్‌బికె ప్రారంభం

ప్రజాశక్తి, శంఖరం(అన్నవరం)

శంఖవరం మండలం కొంతంగిలో రైతు భరోసా కేంద్రాన్ని ప్రత్తిపాడు ఎంఎల్ఎ పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా .యం.ఎల్.ఏ పర్వత మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసమే తమ ప్రభుత్వం పనిచేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఇటీవల ఆపరేషన్ చేయించుకున్న వైకాపా నాయకులు గొర్లి నాగేశ్వరరావు కుమారుడిని ఎంఎల్ ఏ పరామర్శించారు కార్యక్రమంలోశంఖవర ఎంపిడిఒ జె. రాంబాబు, తహాశీల్దార్ కె.సుబ్రహ్మణ్యం, గ్రామ సర్పంచ్ దూడల రామస్వామి, ఎంపీటీసీ నడిగట్ల వీర్రాజు, మండల స్థాయి అధికారులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా ప్రచురణ

-నోటిఫికేషన్ వచ్చే వరకు అభ్యంతరాల స్వీకరణ
- మొత్తం ఓటర్లు 2,90,347

ప్రజాశక్తి- కాకినాడ కార్పొరేషన్

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో వార్డులవారీగా ఓటర్ల జాబితాను శుక్రవారం ప్రకటించారు. 2022 జనవరి ఒకటో తేదీ నాటికి అసెంబ్లీ ఓటర్ల జాబితా ఆధారంగా వార్డులవారీగా ఫొటోలతో కూడిన ఓటర్ల జాబితాను అధికారులు సిద్ధం చేశారు. నగరపాలక సంస్థ ప్రస్తుత పాలకవర్గ పదవీకాలం సెప్టెంబర్‌తో ముగిసిన నేపథ్యంలో తదుపరి ఎన్నికల ప్రక్రియ కోసం ఎలక్షన్ కమిషన్ ఓటర్ల జాబితా ప్రచురించాలని ఈ నెల 19న ఆదేశాలిచ్చింది. ఈసీ ఆదేశాలకు అనుగుణంగా నగరపాలక సంస్థ కమిషనర్ కె.రమేష్ పర్యవేక్షణలో టౌన్‌ప్లానింగ్ విభాగానికి చెందిన అధికారులు, ప్లానింగ్ అధికారుతి శుక్రవారం తుది జాబితాను సిద్ధం చేశారు.

ఓటర్ల జాబితా ప్రకటన

ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో పొటోలతో కూడిన ఓటర్ల జాబితాను విడుదల చేశారు. నగరపాలక సంస్థ కమిషనర్ కే రమేష్ సమక్షంలో డిప్యూటీ సిటీ ప్లానర్ కె.హరిదాస్, ఏసీపీ కె.వి.నాగశాస్త్రులు, మేనేజర్ కర్రి సత్యనారాయణ ఓటర్ల జాబితా విడుదలచేశారు.. వీటిని ఆర్డీవో కార్యాలయం, కాకినాడ అర్బన్, రూరల్ తహాశీల్దార్ కార్యాలయాలు, 48 డివిజన్లలోని వార్డు కార్యాలయాల్లో ప్రజల సమాచారం కోసం జాబితాను అందుబాటులో ఉంచనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే వరకు మార్పులు, చేర్పులు, అభ్యంతరాలను స్వీకరిస్తామన్నారు. ఆయా సచివాలయాల ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. ఓటర్లుగా నమోదు కాకపోతే నమోదు చేసుకోవచ్చునన్నారు. బూత్ లెవెల్ అధికారులు ద్వారా ఎఈఆర్‌వోలు ఇందుకు సంబంధించి నిర్ణయం తీసుకుంటారన్నారు. డిసీపి హరిదాసు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కాకినాడలోని 50 డివిజన్లకు గాను 48 డివిజన్లకు సంబంధించి ఓటర్ల జాబితా ప్రచురించామన్నారు. కార్యక్రమంలో టౌన్‌ప్లానింగ్ సూపరింటెండెంట్ ఎంవీ రామశాస్త్రి, ప్లానింగ్ సెక్రటరీలు ఉన్నారు.

మహిళా ఓటర్లే అధికం

నగరపాలక సంస్థ శుక్రవారం ప్రకటించిన ఓటర్ల జాబితా ప్రకారం మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు. 48 డివిజన్ల పరిధిలో 1,40,557 మంది పురుషులు, 1,49,640 మంది మహిళలు, 150 మంది ఇతరులు ఉన్నారు. మొత్తం ఓటర్లు సంఖ్య 2,90,347గా తేలింది. నోటిఫికేషన్ నాటికి కొత్తగా ఎవరైనా చేరినా, తొలగింపులు జరిగినా ఈ జాబితాలో స్వల్ప మార్పులు జరిగే అవకాశం ఉంది.

సర్వసభ్య సమావేశానికి సభ్యుల గైర్హాజర్

ప్రజాశక్తి - పెదపూడి

ప్రజా సమస్యల పై చర్చించాల్సిన మండల సర్వసభ్య సమావేశం నాయకులు అధికారుల హాజరు తక్కువగా ఉండడంతో తూతూ మంత్రంగా నిర్వహిం చారు. శుక్రవారం ఎంపీపీ కేతా తులసి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వివిధ శాఖల అధికారులు, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు గైర్హాజరు కావడంతో ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. కార్యక్రమం మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభించాల్సి ఉండగా ఆలస్యంగా మూడు గంటలకు ప్రారంభించారు. 18గ్రామాలకు సంబంధించి ముగ్గురు సర్పంచులు మాత్రమే హాజరయ్యారు. 20మంది ఎంపీటీసీ సభ్యులకు గాను 13మంది మాత్రమే హాజరయ్యారు. సుమారు 27శాఖలకు సంబంధించి అధికారులు హాజరు కావలసి ఉండగా 15మంది హాజరయ్యారు. వ్యవసాయ అధికారి టివిఆర్ మణిదీప్ ఆ శాఖ వివరాలు తెలియజేస్తుండగా కాండ్రెగుల గ్రామ ఎంపీటీసీ పేపకాల వెంకటరమణ మాట్లాడుతూ ప్రస్తుతం రైతుల నుంచి ఆర్బికేల ద్వారా ప్రస్తుత నిబంధనలతో రైతులు ధాన్యాన్ని అమ్మే పరిస్థితి లేదన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దష్టికి తీసుకెళ్లాలన్నారు. అధికారులు నాయకులు పూర్తిస్థాయిలో హాజరు కాకపోవడంతో కేవలం టిఫిన్ తో మాత్రమే సమావేశాన్ని తూతూ మంత్రంగా ముగించారు

21న మత్స్యకార దినోత్సవం

ప్రజాశక్తి - తాళ్లరేవు

ముమ్మిడివరంలో ఈనెల 21న నిర్వహించనున్న ప్రపంచ మత్స్యకార దినోత్సవానికి మత్స్యకారులంతా తరలిరావాలని పొన్నాడ వెంకట సతీష్ కుమార్ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా కోరంగి పంచాయతీ చిన్న బొడ్డు వెంకటాయ పాలెం,పెద్ద బొడ్డు వెంకటాయపాలెం జంట గ్రామాల ఆధ్వర్యంలో కొపనాతి నాగరాజు అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. చమురు సంస్థల కార్యకలాపాల వల్ల నష్టపోయిన మత్స్యకారులకు జి.ఎస్.పి.సి, ఓ.ఎన్. జి. సి. సంస్థల ద్వారా చేకూరుతున్న లబ్ధి సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం కొత్తూరు, చొల్లంగిపేటలలో జరిగిన సభలలో ఎంఎల్ఎ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎమ్.పి.పి. రాయుడు సునీత, జడ్‌పిటిసి సామ్యూల్ సాగర్, కోరంగి సర్పంచ్ పెయ్యల మంగేష్, పటవల సర్పంచ్ పినపోతు కామేశ్వరరావు, చొల్లంగిపేట సర్పంచ్ కందిళ్ల గంగాభవాని, ఉపసర్పంచ్ కామాడి భైరవమూర్తి, మల్లాడి శ్రీనివాస్, వైదాడి శ్రీనివాస్, అంగాడి నారాయణరావు, మైదు హరిబాబు, ఆయా గ్రామాల పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

విద్యార్థులకు వక్తృత్వ పోటీలు

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉప్పాడ గ్రంథాలయంలో వకత్వ పోటీలు నిర్వహించారు ఈ పోటీలకు న్యాయ నిర్ణీతగా సిహెచ్ రమేష్, ఎం సత్య ప్రసాద్, బి.సంజీవ్ కుమార్‌లు వ్యవహరించారు. మరో రెండు రోజులు గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మరిన్ని పోటీలు నిర్వహించను న్నట్టు గ్రంథాలయ అధికారి టి నళిని తెలిపారు.


చంద్రమౌళికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంఎల్ఎ చినరాజప్ప

చంద్రమౌళి సేవలతో పార్టీ బలోపేతం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

గుణ్ణం చంద్రమౌళి చారిటబుల్ ట్రస్ట్ అధినేత చంద్రమౌళి సేవలతో తెలుగు దేశంపార్టీ పెద్దాపురం నియోజక వర్గంలో మరింత బలోపేతమవుతుందని ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. చంద్రమౌళి జన్మదినం సందర్భంగా సామర్లకోట మండలం వేట్లపాలెంలో గుణ్ణం చంద్రమౌళి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శుక్రవారం మెగా వైద్య శిబిరాన్ని ఎంఎల్ఎ చినరాజప్ప ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రమౌళికి తమ పార్టీలో సముచిత స్థానాన్ని కల్పిస్తామ న్నారు. చంద్రమౌళి మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ విస్తతస్థాయిలో సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు చెప్పారు. వైద్య శిబిరంలో సుమారు 10 మంది ప్రముఖ వైద్యులు డాక్టర్ కే ఉమాశంకర్, డాక్టర్ ఆర్ హిమాబిందు, డాక్టర్ సౌందర్య, డాక్టర్ సిహెచ్ శేషగిరిరావు, డాక్టర్ అమరేంద్ర, డాక్టర్ సీహెచ్ శామ్యూల్ డాక్టర్ షాలీమా, డాక్టర్ గుణ్ణం హేమ మోహన్, డాక్టర్ ప్రియదర్శిని తదితర వైద్య బృందం పాల్గొని సుమారు 1000 మందికి ఉచిత వైద్య సేవలందించి మందులు పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా చంద్రమౌళికి మాజీ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, శాసనమండలి ప్రతిపక్షనేత యనమల రామకృష్ణుడు, ఎంఎల్‌సి చిక్కాల రామచంద్ర రావు తదితరులు ఫోన్‌లో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సి తనయుడు బొడ్డు వెంకటరమణ చౌదరి, పార్టీ మండల అధ్యక్షులు తోటకూర శ్రీనివాస్, తెలుగురైతు పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు పాలకుర్తి శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు.

పేకాట శిబిరంపై పోలీసుల దాడి

- రూ. 1.14 లక్షలు నగదు, 5 కారులు సీజ్

ప్రజాశక్తి - సామర్లకోట

ఎడిబి రోడ్డులోని చెర్రీ ఇండ్రస్టీస్‌కు చెందిన గెస్ట్ హౌస్‌లో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై సామర్లకోట సిఐ దుర్గా ప్రసాద్, సిబ్బంది ఆకస్మిక దాడులు నిర్వహించారు. పెకాడుతున్న ఎనిమిది మందిని అరెస్టు చేసి, వారివద్ద నుండి రూ.1,14,50, ఐదు కార్లు, ఎనిమిది సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సిఐ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ పేకాట జరుగుతున్నట్టు తమకు సమాచారం రావడంతో ఆకస్మికంగా సిబ్బందితో కలిసి దాడులు జరిపి కేసు నమోదు చేసినట్టు సిఐ చెప్పారు.

నేరాలు ఘోరాలు

గాయపడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ప్రత్తిపాడు జాతీయ రహదారిపై బుధవారం సాయంత్రం ధర్మవరం నుండి ఏలేశ్వరం స్కూటీపై వస్తున్న నూతలపాటి కృష్ణ (45), దంత లాజర్లను ప్రత్తిపాడు పాదాలమ్మ గుడి వద్ద జాతీయ రహదారిపై వెనుక నుండి వస్తున్న కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గాయాల పాలైన కృష్ణ, లాజర్లను కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ కృష్ణ శుక్రవారం సాయంత్రం మృతి చెందినట్లు ప్రతిపాడు ఎస్ఐ కె.సుధాకర్ తెలిపారు.

అట్రాసిటీ కేసు నమోదు

ప్రజాశక్తి-కరప

భార్య భర్తలు ఇద్దరు కులం పేరుతో దూషించారన్న ఫిర్యాదుతో కరప పోలీస్ స్టేషన్‌లో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయినట్లు కరప ఏఎస్ఐ జి ప్రసన్న కుమార్ తెలిపారు. కాకినాడకు చెందిన సింగంపల్లి రామలక్ష్మి కరప మండలం కొంగోడు గ్రామానికి చెందిన డేగల వెంకన్న వద్ద నాలుగు సెంట్లు ఇంటి స్థలం కొన్నారు. ఆ స్థలంలో గృహ నిర్మాణం చేసేందుకు ఈ ఏడాది అక్టోబర్ 27వ తేదీన కాలువపై నుంచి రాకపోకలు సాగించేందుకు తూములు ఏర్పాటు చేసుకున్నారు. అదే గ్రామానికి చెందిన భార్య భర్తలు పెంకే లక్ష్మి, గోవిందులు గృహ నిర్మాణానికి అభ్యంతరం చెప్పడమే కాకుండా కులం పేరుతో దూషిస్తూ ఇక్కడ ఇంటిని నిర్మిస్తే చంపేస్తామని బెదిరించారని బాధితురాలు రామలక్ష్మి శుక్రవారం కరప పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అయిల్ మిల్లులో ప్రమాద ఘటనపై కేసు నమోదు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట మండలం హుస్సేన్ పురంలో వెంకట్రామా అయిల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో గురువారం సాయంత్రం జరిగిన ప్రమాదంపై పోలీస్ కేసు శుక్రవారం నమోదు చేసినట్లు సామర్లకోట పోలీసులు తెలిపారు. పైపులైన్ జాయింట్ వద్ద బరస్టు అయ్యి అందులో వత్తిడితో వెళుతున్న ఆవిరి ఒక్కసారిగా వెదచిమ్మడంతో, ఆవిరి మీదపడి వేట్లపాలెంకు చెందిన మండల వెంకటేశ్వరరావు, హుస్సేన్‌పురానికి చెందిన సైతిన రమణలకు తీవ్రగాయాలైనట్లు పోలీసులు వివరించారు. బాధితుడు వెంకటేశ్వరరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సామర్లకోట సిఐ దుర్గాప్రసాద్ దర్యాప్తు చేస్తున్నారు.


ఎంపికైన దీప్తి డిగ్రీ కళాశాల విద్యార్థులతో ఛైర్మన్ తదితరులు

క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 38 మంది ఎంపిక

ప్రజాశక్తి -మామిడికుదురు

మామిడికుదురు దీప్తి డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 38మందికి ఎంపికయ్యారు. స్థానిక ధూళిపూడి వెంకటేశ్వరరావు సీతాయమ్మ సెమినార్ హాల్లో శుక్రవారం జరిగిన ప్రాంగణం ఎంపికల్లో కళాశాలకు చెందిన 156 మంది ఫైనల్ విద్యార్థులు హాజరయ్యారని దీప్తి కరస్పాండెంట్ డి.వి.వి.సత్యనారాయణ తెలిపారు. వారిలో 30 మందికి సాఫ్ట్వేర్, 8గురికి కామర్స్ సంబంధిత ఉద్యోగాలు లభించినట్లు ఆయన తెలిపారు. తమిళనాడుకు చెందిన థింక్సింక్, ఎగ్జిక్యూటివ్ షిప్ మేనేజ్మెంట్ టెనికో సంస్థలు వచ్చి ఈ ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు ప్రాంగణ ఎంపికల అధికారి కోడూరి వెంకటేష్ తెలియజేసారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు ఆ కళాశాల చైర్మన్ డివిఎస్ అభినందనలు తెలియజేశారు.

పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి -మామిడికుదురు

మామిడికుదురు దీప్తి జూనియర్ కళాశాలలో శుక్రవారం మంచి ఆహారం-సంపూర్ణ ఆరోగ్యం, పరిశుభ్రత-ఆరోగ్య భద్రత తదితర అంశాలపై అవగాహన సదస్సు జరిగింది. స్సదస్సులో పాల్గొన్న నగరం ఎస్ఐ షేక్ జానీ బాషా మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో దీప్తి విద్యాసంస్థల అధినేత డివి.సత్యనారాయణ సేవాసమితి అధ్యక్షులు నక్క త్రిలోచనారావు తదితరులు పాల్గొన్నారు

23న కపిలేశ్వరపురం మండల సమావేశం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

కపిలేశ్వరపురం మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 23న నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ ఎం. రామకష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్థానిక మండల పరిషత్ సమావేశం మందిరంలో బుధవారం ఉదయం 10:30 గంటలకు ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి అధ్యక్షతన జరుగుతుందన్నారు. సమావేశంలో పలు అభివద్ధి పనులపై సమీక్ష నిర్వహిస్తారన్నారు. సమావేశానికి జెడ్‌పిటిసి సభ్యులు, గ్రామ సర్పంచులు, ఎంపిటిసిసభ్యులు, మండల స్థాయి అధికారులు తమ శాఖలకు సంబంధించి పూర్తి సమాచారంతో హాజరు కావాలని ఎంపిడిఒ కోరారు.



విద్యార్థి రాకేష్ చౌదరితో పిఇటి శ్రీనివాసరావు

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-రావులపాలెం

రావులపాలెం డాన్ బాస్కో ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి గారపాటి పూర్ణచంద్ర రాకేష్ చౌదరి జాతీయస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ఫాదర్ ఐ.బల్తాజర్ శుక్రవారం తెలిపారు. అక్టోబర్‌లో అమలాపురంలో జరిగిన రాష్ట్రస్థాయి 8వ సబ్ జూనియర్ బాస్కెట్ బాల్ పోటీల్లో రాకేష్ ప్రతిభ కనబరిచాడని అన్నారు. జాతీయస్థాయిలో ఈనెల 15 నుంచి 21వ తేదీ వరకు హిమాచల్ ప్రదేశ్ కాంగ్రాలో జరుగుతున్న పోటీల్లో ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ తెలిపారు. విద్యార్థికి శిక్షణ ఇచ్చిన పిఇటి పి.శ్రీనివాసరావును, జాతీయ స్థాయికి ఎదిగిన విద్యార్థి రాకేష్ చౌదరిని పలువురు అభినందించారు.


బాధితులకి చెక్కు అందజేస్తున్న రమణారావు

బాధితునికి 'గుడ్ సీడ్' ఆర్థిక సాయం

ప్రజాశక్తి -ఉప్పలగుప్తం

కాలేయ వ్యాధితో బాధపడుతున్న సన్నవిల్లి గున్నాలపేటకు చెందిన ఈతకోట సురేష్ కు గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్, అమలాపురం నియోజకవర్గ వైసిపి యువజన నాయకుడు కుంచే రమణారావు ఆర్థిక సాయం అందించారు. సురేష్ ఇంటికి శుక్రవారం రమణారావు వెళ్లి రూ.20 వేలు చెక్కును అందజేశారు. అదే గ్రామానికి చెందిన దోనిపాటి గంగులు ఇటీవల ఆకస్మికంగా మృతి చెందాడు. మృతుని కుటుంబాన్ని రమణారావు పరామర్శించి, మృతిని భార్య సత్తికొండకు ఆర్థిక సాయం అందించారు. గ్రామంలో మృతి చెందిన తల్లి కుమార్తెలు గుంట్రు వెంకటలక్ష్మి, మానస చిత్రపటాలకు రమణారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్య క్రమంలో మాజీ సర్పంచ్ తొత్తరమూడి నరసింహారావు, నాయకులు గుంట్రు చిట్టిబాబు, గొల్లపల్లి వెంకటేశ్వరరావు, నాగరాజు, పోలినాటి వెంకటేశ్వరరావ తదితరులు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలు మృతి

ప్రజాశక్తి - అంబాజీపేట


వీరమ్మ (ఫైల్ ఫొటో)

గంగలకుర్రు గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు వంగా వీరమ్మ (102) శుక్రవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు. ఈమె గంగలకుర్రు మాజీ ఎంపిటిసి సభ్యుడు వంగా శ్రీ రామకృష్ణ మాతృ మూర్తి. ఈమెకు నలుగురు కుమారులు ఆరుగురు కుమార్తెలు, 24 మంది మనుమలు, మనవరాళ్లు, 23 మంది ముని మనుమలు, మనవరాళ్లు ఉన్నారు. వంగా వీరమ్మ కుమారులు రంగారావు, శ్రీనివాసరావు, గోపాలరావులను స్థానికులు పరామర్శించారు.

విఆర్‌ఎల సంఘం అధ్యక్షుడు ఫణికుమార్ మృతి

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

మండల విఆర్ఎ ల సంఘం అధ్యక్షుడు భీమనపల్లి పంచాయతీ వడ్డి చెరువుకు చెందిన మెండి గౌరీశ్వర ఫణి కుమార్ శుక్రవారం రాత్రి మృతి చెందారు. కొంతకాలంగా ఫణి కుమార్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయనకు భార్య, కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఫణి కుమార్ మృతి పట్ల సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్, మాజీ సర్పంచ్ యాళ్ళ లక్ష్మీనారాయణ, తహాశీల్దార్ జె. వెంకటేశ్వరి, ఆర్ఐ ఎంవి.రమణ, విఆర్‌ఒల సంఘ అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.అహ్మద్ అలీషా తదితరులు సంతాపం తెలిపారు.

విఆర్‌ఒలు పని వేళలు పాటించాలి

ప్రజాశక్తి -రామచంద్రపురం

విఆర్‌ఒలు అందరూ ప్రభుత్వ నిర్దేశించిన సమయాల్లోనే విధులు నిర్వహించాలని విఆఆర్‌ఒల సంఘం జిల్లా నాయకులు మద్దాల బాపూజీ పిలుపునిచ్చారు. ఆయన విలేకరులతో మాట్లాడతూ ప్రభుత్వం నిర్దేశించిన ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే పనిచేయాలని, సెలవు దినాలలో ప్రభుత్వం విధులు నిర్వహించరాదని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణ మాకు ప్రజలే ముఖ్యం ఉద్యోగులు కాదని వ్యాఖ్యానించడంపై ఆయన స్పందించారు. మంత్రి వ్యాఖ్యలతో ప్రభుత్వానికి ఉద్యోగులపై ఉన్న అభిప్రాయం వ్యక్తం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మిగిలిన ఉద్యోగ సంఘాలు కూడా దీనిపై ఆలోచించాలని ఆయన కోరారు.

వెలుగు కార్యాలయంలో సమీక్ష

ప్రజాశక్తి -కపిలేశ్వరపురం

స్థానిక వెలుగు కార్యాలయంలో శుక్రవారం మండల మహిళా సమీక్ష ఇసి(ఎడ్స్‌కేటివ్ మెంబర్స్) సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎపిఎం బి.అర్జున్, యానిమినేటర్లు, వివోఎల తో హౌసింగ్ రుణాలు, బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి, విఆర్ఎఫ్ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించి వాటిపై చర్చించారు. కార్యక్రమంలో వెలుగు ఎపిఎం అర్జున్, స్త్రీ నిధి మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

సబ్ స్టేషన్ నిర్మాణ స్థలం పరిశీలన

ప్రజాశక్తి - మామిడికుదురు

పాశర్లపూడిలంకలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం పంచాయతీ కేటాయించిన 4 సెట్లు స్థలాన్ని శుక్రవారం కనెక్షన్ డిఇఇ వై.డేవిడ్, ఎడిఇ జ్యోతి పరిశీలించారు. ప్రభుత్వం నుచి సబ్ స్టేషన్ నిర్మాణానికి ఆమోదం లభించిందని త్వరలోనే పనులు చేపడతామన్నారు. ఆయన వెంట ఎడిఇ సిహెచ్ శ్రీనివాసరావు, సర్పంచ్ సూర్య ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.